గురువారం 20, జూన్ 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

వర్షాలపై కీలక అప్‌డేట్... ఐదురోజులు ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19: తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ఆవర్తం కోస్తాంధ్ర, తెలంగాణ మీదుగా సముద్రమటానికి సగటున 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉందని పేర్కొంది. బుధవారం రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. అలాగే గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. శుక్రవారం నుంచి శనివారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 24 వరకు పలుచోట్ల మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

కరీంనగర్ బస్ స్టేషన్ లో పుట్టిన చిన్నారి.. జీవితకాలం ఉచిత బస్ పాస్ మంజూరు 2లో

చేతులు కలిపిన కిమ్, పుతిన్.. కీలక ఒప్పందంపై సంతకాలు 3లో

రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు.. పూలవర్షంతో స్వాగతం పలికిన కార్యకర్తలు 3లో

మోదీ చేతి వేలిని పట్టుకుని పరిశీలించిన నితీశ్ కుమార్.. వీడియో వైరల్.. 3లో

రేపే రాష్ట్ర కేబినెట్ భేటీ...

ఆ రెండు అంశాలపైనే చర్చ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19: తెలంగాణ మంత్రివర్గ సమావేశాన్ని రేపు శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. 21న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సచివాలయంలో జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15లోగా రైతు పంట రుణాలను మాఫీ చేస్తామని గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ప్రభుత్వం నిర్ణయం మేరకు ప్రధానంగా ఇదే అంశంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇంకా రుణమాఫీకి సుమారు రూ.30 వేల కోట్లు అవసరం కానున్నట్లు సమాచారం. మరోవైపు, రైతు భరోసాకు మరో రూ.7 వేల కోట్లు కావాల్సి ఉందని తెలుస్తోంది. ఈ పథకాల అమలు కోసం అన్ని నిధుల సేకరణ ఎలా చేయాలనే అంశంపై మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. రైతు రుణమాఫీకి సంబంధించి ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ రూపకల్పనపైన చర్చించనున్నట్లు కూడా తెలిసింది. కేబినెట్ ప్రభుత్వ ఉద్యోగుల డీఏలపై చర్చ ప్రభుత్వ ఉండకపోవచ్చని వర్గాలు తెలిపాయి.

న్యూయార్క్ తరహాలో హైదరాబాద్

అద్భుత నగరంగా ఆవిర్భవిస్తుంది: సీఎం రేవంత్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19: హైదరాబాద్ నగరాన్ని అమెరికాలోని న్యూయార్క్‌ను పోలిన రీతిలో తీర్చిదిద్దాల్సి ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌ను ప్రపంచంలోని పేరొందిన నగరాల సరసన నిలబెట్టాలన్నది తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో 'కుష్‌మన్ అండ్ వేక్ ఫీల్డ్'సంస్థ ఆసియా పసిఫిక్ సీఈవో మ్యాథ్యూ భౌ ప్రతినిధి బృందం భేటీ అయింది. సచివాలయంలో మంగళవారం జరిగిన ఈ భేటీలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు పలువురు అధికారులు ఈ భేటీలో ఉన్నారు. తాము ఇతర నగరాలతో పోటీ పడటం లేదని, ప్రపంచ నగరాల స్థాయిలో హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలన్నదే తమను లక్ష్యంగా చేసుకుని దేశంలోని రేవంత్‌ని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, రీజనల్ రింగ్, మెట్రో రైలు మార్గం విస్తరణతో హైదరాబాద్ మరింత అద్భుతంగా తయారవుతుందని సీఎం తెలిపారు.

గుడి పూజారులకు ప్రతి నెలా గౌరవ వేతనం

అందజేసిన ఎమ్మెల్యే కాలేరు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19: నియోజకవర్గంలోని పలు గుడుల్లో పూజలు చేస్తోన్న పేద పూజారులకు ప్రతి నెల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గౌరవ వేతనం అందజేస్తున్న విషయం తెలిసిందే.. కాగా గురువారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ నెలకు సంబంధించి 13 మంది పూజారులకు ఒకొక్కరికీ రూ. 5వేల చొప్పున మొత్తం రూ. 65 వేల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే కాలేరు అందజేశారు. ఈ సందర్భంగా పూజారులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు.

ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19: బీజేపీ యువమోర్చా గోల్నాక డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం హిందూ సామ్రాజ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గంగానగర్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎన్. గౌతమ్ రావు హాజరు కాగా... బీజేపీ నాయకులు శ్యామ్ రాజ్, మూల రవీందర్ గౌడ్, కేసరి నర్సింగ్ రావు యాదవ్, రాంచందర్, శ్రీధర్ గౌడ్, సింగీతం రాజేష్, ఈశ్వరరావు , గాజుల గోపాల్, చందు, శ్రీకాంత్, విష్ణువర్ధన్, శ్రీనివాస్, కేశవ్, సంతోష్ వర్మ, రాకేష్, మహావీర్, జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు..

రాష్ట్ర ప్రజలకు గుడ్ న్యూస్

కొత్త రేషన్ కార్డుల జారీపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19: తెలంగాణలో కొన్ని ఏండ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ కొత్త కార్డుల జారీపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ప్రజావాణీ కార్యక్రమం ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించింది. అధికారులు అర్హుల ఎంపిక ప్రక్రియ కూడా స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల జారీపై కీలక ప్రకటన చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అర్హుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని, త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని గుడ్ న్యూస్ చెప్పారు. ఇక, మూడేళ్లలోనే తన సొంత నియోజకవర్గం పాలేరులో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. వచ్చే నెల నుండి రైతులకు రుణమాఫీ ప్రక్రియ చేస్తామని తెలిపారు. త్వరలోనే అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా పెన్షన్లు అందిస్తామన్నారు.

నరేంద్రనగర్ పార్కును సుందరంగా తీర్చిదిద్దాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19: నల్లకుంట డివిజన్ నరేంద్రనగర్ పార్కును సుందరంగా తీర్చి దిద్దాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన నరేంద్రనగర్ పార్కు సుందరీకరణ పనులను అధికారులతో కలసి పరిశీలించి పలు సూచనలు చేశారు. పనులను త్వరితగతిన చేపడుతున్నామని అధికారులు వివరించారు. కార్యక్రమంలో డీఈ ప్రవీణ్, ఏఈ దివ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19: ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బాగ్ అంబర్ పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు హాజరై .. రాహుల్ గాంధీ పుట్టిన రోజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పోచమ్మ బస్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ కోమల్ , బ్లాక్ ప్రెసిడెంట్ ప్రసన్న, డివిజన్ ప్రెసిడెంట్ శాంతా మణి, హర్నియా బేగం, డివిజన్ వైస్ ప్రెసిడెంట్లు కవిత, డివిజన్ జనరల్ సెక్రెటరీ ఫాతిమా బేగం, కల్పన తదితరులు ఉన్నారు.

త్యాగం, వారసత్వం, పోరాటం రాహుల్ తత్వం

సీఎం రేవంత్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా . ఆయనకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఎక్స్‌లో రాహుల్ గాంధీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని అసమానతలకు వ్యతిరేకంగా పోరాడటం అతని వ్యక్తిత్వమని పేర్కొన్నారు. వెనుకబడిన వారికి అండగా ఉండాలనేది ఆయన దృక్పథమన్నారు. త్యాగం, వారసత్వం, పోరాటం ఆయన తత్వమని రాహుల్ అన్నారు. ఆయన తెలివైనవాడని.. భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు రాహుల్ అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి రేవంత్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా..

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

విద్య మాత్రమే సామాజిక అంతరాలను తగ్గిస్తుంది : మంత్రి కొండా సరేఖ

ఇయ్యాల్టి న్యూస్, మెదక్ , జూన్ 19: బడిబాట కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో ఉత్తేజాన్ని నింపుతుందని అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా కొల్చారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్‌బుక్స్, దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యతోనే సమాజంలోని అంతరాలు పోతాయన్నారు. ఆర్థిక, సామాజిక అంతరాలను తగ్గించేది విద్య మాత్రమేనని స్పష్టం చేశారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చూడాల్సిన గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలు పుః ప్రారంభమైన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందజేశామన్నారు.

వదిన ఇచ్చిన పెన్‌తో ఫస్ట్ సైన్..!

బాధ్యతలు స్వీకరించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 19: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు జనసేన అధినేత పవన్ కల్యాణ్.. విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత.. బాధ్యతలు చేపట్టారు జనసేనాని.. డిప్యూటీ సీఎంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు దస్త్రాలపై సంతకాలు చేశారు. అయితే, ఈ మధ్యే.. మెగాస్టార్ చిరంజీవి భార్య, తన వదిన సురేఖ.. జనసేనాని పవన్ కల్యాణ్‌కు ఓ పెన్ గిఫ్ట్‌గా ఇచ్చారు.. బాధ్యతలు స్వీకరిస్తూ సంతకాలు చేస్తున్న తరుణంలో.. తన వదిన గిఫ్ట్‌గా ఇచ్చిన పెన్నును ఉపయోగించారు పవన్ కల్యాణ్..ఇక, ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన పవన్ కల్యాణ్‌కు మంత్రులు, జనసేన నేతలు అభినందనలు తెలిపారు. మెగా బ్రదర్, సోదరుడు నాగబాబు, వివిధ శాఖల అధికారులు, ఎమ్మెల్యేలు, నేతలు పవన్‌కు అభినందనలు తెలిపారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ.. తదితర నేతలు పవన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. మరోవైపు.. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి సీనియర్ ఐఏఎస్ అధికారి శశి భూషణ్, ఇతర అధికారులు హాజరయ్యారు.

పాత బ్లడ్ ఉంటే పక్కకు తప్పుకొండి..

ఏపీ పోలీసులకు హెూం మంత్రి వార్నింగ్

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 19: పోలీసుల్లో పాత బ్లడ్ ఉంటే పక్కకు తప్పుకోవాలంటూ మరోసారి వార్నింగ్ ఇచ్చారు హెూం మంత్రి వంగలపూడి అనిత.. బుధవారం హెూం మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వంగలపూడి అనితకు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు డీజీపీ హరీష్ గుప్తా.. ఇక, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు దయ వల్ల, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో హెూం మంత్రిగా బాధ్యతలు చేపట్టాను. సామాన్య టీచర్‌ను హెూం మంత్రిగా చేసిన పాయకరావుపేట ప్రజలందరికీ ధన్యవాదాలు అన్నారు.. నా మీద పెట్టిన గురుతర బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని వెల్లడించారు. ఇక, గత ఐదేళ్లలో లా అండ్ ఆర్డర్‌లో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి.. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా శాంతిభద్రతల నిర్వహణ ఉంటుందని తెలిపారు హెూంమంత్రి అనిత.. దిశా పోలీస్ స్టేషన్ల పేరు మారుస్తామని ప్రకటించిన ఆమె.. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కూడా చాలా ఇబ్బందులు ఉన్నాయి. పోలీసుల్లో పాత బ్లడ్ ఉంటే పక్కకు తప్పుకోవాలని సున్నితంగా హెచ్చరించారు. పోలీసులు ప్రజలకు అనుకూలంగా పని చేయాలి.. ఖాకీ డ్రెస్ కు గౌరవంగా పని చేయాలని స్పష్టం చేశారు.. సోషల్ మీడియాలో మనోభావాలు దెబ్బ తీసేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. 100 రోజుల్లో గంజాయి, డ్రగ్స్ రవాణా చాల వరకూ తగ్గిస్తాం. గత ప్రభుత్వంలో అక్రమ కేసులపై విచారణ జరిపిస్తాం. అక్రమాలకు బలైన వారు కేసు రీ-ఓపెన్ చేయాలని కోరితే తప్పకుండా చేస్తాం అని ప్రకటించారు ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత.

సెలవులో న్యాయమూర్తి..

జగన్ కేసుల విచారణ నేటికి వాయిదా

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీఫ్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేసుల విచారణ గురువారానికి వాయిదా పడింది. జగన్‌పై నమోదైన క్విడ్ ప్రోకోకు సంబంధించిన కేసుల విచారణ బుధవారం హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టులో జరగాల్సి ఉంది. అయితే, న్యాయమూర్తి సెలవులో ఉండడంతో కేసుల విచారణ వాయిదా పడింది.

ఈ బాధ్యత కరీంనగర్ ప్రజల బిక్ష..

- బండి సంజయ్ ఎమోషనల్ కామెంట్స్
- సామాన్య కార్యకర్త నుంచి జాతీయ స్థాయికి ఎదిగానంటే బీజేపీ కారణం
- 152 రోజులు కుటుంబానికి దూరమై ప్రజా సంగ్రామయాత్రలో పాల్గొన్నారని గుర్తు చేసిన మంత్రి
- కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కరీంనగర్ కు చేరుకున్న సంజయ్

ఇయ్యాల్టి న్యూస్, కరీంనగర్ , జూన్ 19: ఈ బాధ్యత కరీంనగర్ ప్రజలు పెట్టిన బిక్ష అని..సామాన్య కార్యకర్త నుంచి జాతీయ స్థాయికి ఎదిగానంటే బీజేపీ కారణమని బండి సంజయ్ అన్నారు. 152 రోజులు కుటుంబానికి దూరమై ప్రజా సంగ్రామయాత్రతో తన వెంట ఉన్నారని గుర్తుచేశారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా సొంత గడ్డ కరీంనగర్ కు చేరుకున్న బండి సంజయ్ కి బీజేపీ కార్యకర్తలు బుల్డోజర్ తో అపూర్వ స్వాగతం పలికారు. బుల్డోజర్లపై నుంచి పూలు చల్లి%%గజమాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. కరీంనగర్ గడ్డకు పాదాభివందనం చేయడం ద్వారా తనను ఎంపీగా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. జై బీజేపీ%%. జైజై నరేంద్ర మోడీ%%. భారతమాతాకీ జై అంటూ నినదించారు బండి సంజయ్. బండి సంజయ్ కరీంనగర్ గడ్డపై ప్రణమిల్లి సాష్టాంగ నమస్కారం చేయడంతో కరీంనగర్ ప్రజలు ఫిదా అయ్యారు. అనంతరం గీతాభవన్ చౌరస్తాకు చేరుకున్న బండి సంజయ్ కు అపూర్వ స్వాగతం దక్కింది. స్థానిక ముస్లిం నేతలు భారీ గజమాలతో స్వాగతం పలికారు. నేరుగా బండి సంజయ్ మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. కార్యకర్తల కష్టార్జితం వల్లే ఈరోజు తనకు ఈ పదవి లభించిందన్నారు. ఈ పదవి, హెూదా కార్యకర్తలకు అంకితం చేస్తున్నానన్నారు.

కరీంనగర్ బస్ స్టేషన్‌లో పుట్టిన చిన్నారి..

జీవితకాలం ఉచిత బస్ పాస్ మంజూరు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 19: రాష్ట్రంలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. కరీంనగర్ బస్ స్టేషన్ లో ఓ తల్లి చిన్నారికి జన్మనిచ్చింది. ఆ చిన్నారికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జీవితకాలం ఉచిత బస్ పాస్ మంజూరు చేసింది. డెలివరీ చేసి మానవత్వం చాటిన ఆర్టీసీ సిబ్బందికి ఘన సన్మానం చేసింది. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 16న కూమారి అనే గర్భిణీ, తన భర్తతో కలిసి భద్రాచలం బస్సు కోసం కరీంనగర్ బస్ స్టేషన్ కు వచ్చారు. ఆమెకు బస్ స్టేషన్ లో నొప్పులు ఎక్కువయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది వెంటనే 108 కాల్ చేసి సమాచారం ఇచ్చారు. ఈ లోగా నొప్పులు ఎక్కువ కావడంతో.. ఆర్టీసీ మహిళా సిబ్బంది ముందుకు వచ్చారు. చీరలను అడ్డుపెట్టి నార్మల్ డెలివరీ చేయగా ఆడపిల్ల పుట్టింది. అనంతరం అంబులెన్స్ సాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. కరీంనగర్ బస్ స్టేషన్ లో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణికి చీరను అడ్డుకట్టి కాన్పు చేసి మానవత్వం చాటిన తమ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం హైదరాబాద్ బస్ భవన్ లో బుధవారం అభినందించింది. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు.

బిందాస్‌గా బీరు కొడుతూ ...ఆఫీసులో కొలువు వెలగబెడుతూ...ఆర్టీవో ఉద్యోగి నిర్వాకం!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 19: మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలోని ఓ ఉద్యోగి ఏకంగా ఆఫీస్‌లోనే దుకానం పెట్టాడు. బిందాస్‌గా బీరు కొడుతూ కొలువు వెలగబెడుతున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సదరు ఉద్యోగి నిర్వాకం వెలుగు చూసింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు అతడిని సర్వీస్ నుంచి తొలగించి ఇంటికి పంపారు. ఈ షాకింగ్ ఘటన జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. మహబూబాబాద్ ఆర్టీవోలో ఉద్యోగి నిర్వాకం.. బీరు తాగుతూ విధులుమహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన సురేష్ డేటాబేస్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సీఎఫ్ఎస్టీ అప్లికేషన్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మేనేజ్‌మెంట్ సర్వీస్ వంటి పనులు చేస్తుంటాడు. మంగళవారం ఆఫీస్‌కి వచ్చిన సురేష్ వర్కింగ్ టైంలో తన సీటులో కూర్చుని, టేబుల్‌పై బీరు పెట్టి.. తాగుతూ విధులు నిర్వర్తించాడు. మత్తులో తూలుతూ పనులు చేస్తున్న అతన్ని లైసెన్స్ కోసం వెళ్లిన ఓ వ్యక్తి చూసి, తన ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో అది కాస్తా వైరల్‌గా మా రింది. దీనిపై సమాచారం అందుకున్న డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్, రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ సీరియస్‌గా పరిగణించారు. వెంటనే సురేశ్‌ను ఉద్యోగం నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. అతని స్థానంలో మరో ఉద్యోగిని రిక్రూట్ చేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

మీడియా అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 19: రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ (గుర్తింపు కార్డు) గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రతి రెండు సంవత్సరాలకోసారి అక్రిడేషన్ కార్డుల సదుపాయం రాష్ట్ర సమాచార శాఖ కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఆ గడువు ఈ నెల జూన్ 30వ తేదీతో ముగుస్తుండగా, గడువు తేదీని సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కామంతో కళ్లు మూసుకు పోయి కన్న బిడ్డపైనే....

మియాపూర్ బాలిక మృతి కేసులో కొత్త ట్విస్ట్

- పోర్న్ వీడియోలు చూస్తూ చెడు అలవాట్లకు బానిసైన తండ్రి నరేష్
- తన కోరికను తీర్చాలని సొంత కూతురిని బలవంత పెట్టిన వైనం
- తండ్రి వ్యవహారాన్ని తల్లికి చెప్తానని బెదిరించిన బాలిక
- గట్టిగా అరవడంతో కోపంతో కూతురిని హతమార్చిన తండ్రి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూన్ 19: మియాపూర్ బాలిక అనుమానాస్పద కేసులో కొత్త ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. బాలిక వసంతని తండ్రి హత్య చేసినట్లుగా పోలీసులు నిర్ధారించారు. మియాపూర్ పోలీసుల కథనం ప్రకారం.. తండ్రి నరేష్ బాలికను నిర్మానుష ప్రాంతంలోకి తీసుకెళ్లి తన కోరికను తీర్చాలని బలవంత పెట్టాడు. తండ్రి కోరిక విని గట్టిగా అరిచింది ఆ బాలిక.. తండ్రి వ్యవహారాన్ని తల్లికి చెప్తానని బెదిరించింది. పోర్న్ వీడియోలు చూస్తూ చెడు అలవాట్లకు బానిసయ్యాడు బాలిక తండ్రి బానోతు నరేష్.. తన కోరిక తీర్చాలంటూ బాలిక పై ఒత్తిడి తెచ్చాడు. అమ్మకు చెప్తానని బాలిక గట్టిగా అరవడంతో కోపంతో కన్న కూతురిని హతమార్చాడు. నడిగడ్డ తండా సమీపంలోని పొదల్లోకి తీసుకువెళ్లి జుట్టు పట్టుకుని నేలకేసి కొట్టి హత్య చేశాడు. బాలికను హతమార్చి నిర్మానుష్య ప్రాంతం నుంచి బయటకు వచ్చాడు. వారం రోజుల తర్వాత బాలిక మిస్సింగ్ మిస్టరీ బయటపడింది. ఇంటి సమీపంలోనే బాలిక మృతదేహం లభ్యమైంది. తండ్రిపై అనుమానంతో తమదైన తీరులో పోలీసుల దర్యాప్తు కొనసాగించారు. తండ్రి నరేష్ 11 నిమిషాల వ్యవధిలోనే బాలిక ను హత్య చేశాడు. అనంతరం అక్కడి నుంచి బయటకు వచ్చాడు. బాలిక చనిపోయిందా లేదా అని చూసేందుకు మరోసారి హత్య జరిగిన ప్రదేశానికి వెళ్లాడు. వరుసగా మూడు రోజుల పాటు బాలిక మృతదేహాన్ని చూస్తూ వచ్చాడు. తన కూతురు మిస్ అయినట్లు నరేష్ దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక తండ్రి నరేష్.. వారం రోజుల పాటు అస్సలు విషయం దాచాడు. నరేష్ హత్య చేసినట్లుగా పోలీసుల నిర్ధారించారు. స్వగ్రామం మహబూబబాద్ జిల్లా మర్రిపెడ మండల్ ఎల్లంపేట్ గ్రామం లక్ష్మన్ తండా అని తెలిపారు. బ్రతుకుదెరువు కోసం నరేష్ కుటుంబం నడిగడ్డ తండాకు వలసవచ్చింది. వచ్చిన 15 రోజులకే కన్న కూతురును హత్య చేశాడు కసాయి తండ్రి. నాలుగు బృందాలతో సీసీ టీవీ ఫుటేజ్ ను పరిశీలించిన పోలీసులు. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును ఛేదించారు. మియాపూర్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

జపాన్‌ను వణికిస్తున్న మరో మహమ్మారి.. 48 గంటల్లో మనిషిని చంపేస్తుందట..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19 : కొవిడ్ మహమ్మారి నుంచి బయటపడకముందే మరో మహమ్మారి పుట్టుకొచ్చింది. అది కేవలం 48 గంటల్లో మనిషిని చంపేస్తుందట. ఈ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ తాజాగా జపాన్‌లో వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఈ బ్యాక్టీరియా బారినపడ్డ కేసులు వెయ్యి దాటాయి. ఈ ప్రాణాంతక ఇన్ఫెక్షన్‌ను స్ట్రెప్టోకోకల్ టాక్సిక్ షాక్ సిండ్రోమ్ (ఎస్‌టీఎస్‌ఎస్) అంటారు. ఈ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తికి ఉదయాన్నే పాదాల వాపు వస్తే, అది మధ్యాహ్నానికి మోకాలి ప్రాంతానికి చేరుకుంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ఈ ఇన్ఫెక్షన్‌ను ఐరోపాలోని మరో ఐదు దేశాలలో కూడా గుర్తించారు. ఈ ఏడాది జపాన్‌లో 2,500 కొత్త కేసులు నమోదు కాగా, వారిలో 30 శాతం మంది మరణించారని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. లక్షణాలు: చేతులు, కాళ్లలో నొప్పి, వాపు, జ్వరం, రక్తపోటు మొదలైనవి. ఇన్ఫెక్షన్ పెరిగేకొద్దీ శ్వాసకోశ సమస్యలు వస్తాయి. చివరికి మరణం సంభవిస్తుంది. 50 ఏండ్ల వయసున్న వారు ఎక్కువగా దీని ప్రభావానికి గురవుతున్నారు. ఈ బ్యాక్టీరియా ప్రజల పేగులలో పేరుకుపోతున్నది. చికిత్స: ప్రజలు పరిశుభ్రత పాటించాలి. గాయాలకు వీలైనంత త్వరగా చికిత్స చేయాలి.



బదిలీ వేటుకు ఎస్సై నో .. హెడ్ కానిస్టేబుల్‌పై కన్నేసి...

ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, జూన్ 19 : ఓ ఎస్ఐ యవ్వారం హాట్ టాపిక్‌గా మారింది. గతంలో లైంగిక వేధింపులపై శిక్ష ఎదుర్కొన్నా తీరు మారలేదు. తాజాగా మరో మహిళా హెడ్ కానిస్టేబుల్ పట్ల లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఆరోపణల నేపథ్యంలో అరెస్టయ్యాడు. ఆయనను కస్టడీకి తీసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు విచారిస్తున్నారు. ఇంతకీ ఎవరా ఎస్సై.? ఎవరిపై లైంక వేధింపులకు పాల్పడ్డాడు.? ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు.? ఇప్పుడు చదివేద్దాం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులు నిత్యం వివాదాలకు కేరాఫ్ అడ్రస్?గా నిలుస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో %లూర్రా% భుజంగరావు జైలుపాలు అవ్వగా.. కొద్దిరోజుల క్రితం చిట్యాల పోలీస్ స్టేషన్లో

రౌడీషీటర్ బర్త్ డే వేడుకలు జరిపిన ఎస్సై బదిలీ అయ్యాడు. ఆ సంఘటన జరిగిన వారం రోజుల్లోనే మహాదేవాపూర్ ఎస్సైపై మరో వివాదం వెలుగులోకి రావడంతో బదిలీ వేటు పడింది. తాజాగా కాళేశ్వరం ఎస్సై భవానీ సేన్?పై లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను పోలీసు ఉన్నతాధికారులు కస్టడికి తీసుకున్నారు. ఎస్సై భవాని సేన్? వేధింపుల పాల్పడి అరెస్టయ్యాడు. మరోసారి అదే పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న రమ అనే మహిళ హెడ్ కానిస్టేబుల్ పట్ల లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. మహిళా హెడ్ కానిస్టేబుల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీస్ ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించారు. విచారణ నేపథ్యంలో ఎస్సై భవాని సేన్?పై అదే కాళేశ్వరం %లూ%లో కేసు నమోదు చేశారు పోలీసులు. సర్వీస్ రివాల్వర్ స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ఆయన్ని కస్టడీకి తీసుకొని విచారిస్తున్నారు.

దేశాన్ని అలా మార్చడమే నా లక్ష్యం

నలంద వర్సిటీ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో మోదీ

ఇయ్యాల్టి న్యూస్, బీహార్, జూన్ 19 : భారతదేశాన్ని ప్రపంచ విద్య, విజ్ఞాన కేంద్రంగా మార్చడమే తన లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ప్రధానిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన 10 రోజుల్లోనే నలంద యూనివర్సిటీని సందర్శించే అవకాశం తనకు లభించినందుకు సంతోషంగా ఉందన్నారు. బిహార్ రాజ్‌గిర్‌లోని నలంద యూనివర్శిటీ కొత్త క్యాంపస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిహార్ గవర్నర్ రాజేంద్ర వీ ఆర్లేకర్, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ పాల్గొన్నారు.'దేశ గుర్తింపును ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఆవిర్భవించడమే నా లక్ష్యం. ప్రముఖ నాలెడ్జ్ సెంటర్ అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో కోటి మందికి పైగా విద్యార్థులు సరికొత్త సాంకేతికతను ఉపయోగించుకుని ప్రయోజనాలు పొందుతున్నారు. నలంద యూనివర్సిటీ పునర్నిర్మాణంతో దేశం స్వర్ణయుగాన్ని ప్రారంభించబోతోంది. ఈ కొత్త క్యాంపస్ ప్రపంచానికి భారతదేశాన్ని పరిచయం చేస్తుంది. నలంద అనేది కేవలం పేరు మాత్రమే కాదు. ఒక గుర్తింపు, గౌరవం. నలంద ఒక విలువైన మంత్రం. అగ్ని పుస్తకాలను కాల్చగలదు గానీ జ్ఞానాన్ని నాశనం చేయలేదు. నలంద కొత్త క్యాంపస్ దేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి ఉదాహరణగా చూపుతుంది. బలమైన మానవ విలువలపై ఆధారపడిన దేశాలకు గతాన్ని ఎలా పునరుద్ధరించాలో, మంచి భవిష్యత్తుకు పునాది ఎలా వేయాలో చూపుతుంది. గత 10 ఏళ్లలో దేశంలో సగటున ప్రతి వారం ఒక విశ్వవిద్యాలయం నిర్మితమవుతోంది. ప్రతిరోజూ సగటున రెండు కొత్త కళాశాలలు నిర్మితవుతున్నాయి. దేశంలో ప్రస్తుతం 23 ఐఐటీలు ఉన్నాయి. 10 ఏళ్ల కిందట 13 మాత్రమే ఉండేవి.' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు.. పూలవర్షంతో స్వాగతం పలికిన కార్యకర్తలు

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూన్ 19 : కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఈరోజు తన 54వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. మరోవైపు రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక గాంధీతో కలిసి పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పోస్టర్లు వేశారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ ప్రధాన కార్యాలయం, 10 జనపథ్ చుట్టూ శుభాకాంక్షల హెర్డింగ్‌లు, బ్యానర్‌లు ఏర్పాటు చేశారు. ఇంతలో పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు కార్యకర్తలు పూలతో ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, రాయ్‌బరేలీ ఎంపీ అయిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ కార్యకర్తలందరూ గొప్ప వేడుకలకు దూరంగా ఉండాలని, బదులుగా మానవతా ప్రయత్నాలు,

దాతృత్వ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా వేడుకలను జరుపుకోవాలని సూచించారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్లో ఓ పోస్టును పెట్టింది. ప్రేమను ఎంచుకోవడం మీకున్న అచంచలమైన నిబద్ధత, కోట్ల మంది జీవితాల పట్ల మీ కరుణ మీకు ప్రత్యేక గుర్తింపునిస్తుంది. మీకు సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని కోరుకుంటున్నాను." అని ఖర్గే రాహుల్ కు శుభాకాంక్షలు తెలిపారు. తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు సెల్వపెరుత్‌గై కూడా రాహుల్ పుట్టినరోజు సందర్భంగా చెన్నైలోని ఓ ఆలయంలో ప్రార్థనలు చేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలియజేసారు. అన్ని అసమానతలతో పోరాడటం రాహుల్ నేర్పిన నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ రాహుల్ కు పార్టీ విషెస్ చెప్పింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "భారత రాజ్యాంగ విలువల పట్ల వ్యక్తిత్వమని అన్నారు. అణగారిన వర్గాల పక్షాన నిలబడాలన్నది ఆయన దృక్పథం. త్యాగం వారసత్వం, పోరాటమే ఆయన తత్వశాస్త్రం. ఆయన చిత్తశుద్ధి, రేపటి కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు" అని రేవంత్ రెడ్డి అన్నారు.

కేజ్రీవాల్‌కు షాక్.. జూలై 3 వరకు కస్టడీ పొడిగింపు..!

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూన్ 19 : మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు జూలై 3 వరకు పొడిగించింది. కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోర్టును కోరింది. తదుపరి విచారణకు సీఎం కస్టడీ ముఖ్యమంతి ఈడీ వాదనలు వినిపించింది. అయితే, వాదనలను కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వివేక్ జైన్ కొట్టిపడేశారు. ఈడీ కస్టడీ పొడిగింపు పిటిషన్ 'యోగ్యత లేనిది' అని పేర్కొన్నారు. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను ఈడీ మార్చి 21న అరెస్టు చేసింది. ఆ తర్వాత ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉంటున్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. ఆ తర్వాత మరికొద్ది రోజులు మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని కోరగా.. సుప్రీంకోర్టు నిరాకరించింది. దాంతో ఆయన మళ్లీ జూన్ 2న జైలులో లొంగిపోయిన విషయం తెలిసిందే. మరో వైపు ఇదే కేసులో నిందితుడు వినోద్ చౌహాన్ కస్టడీని జూలై 3 వరకు పొడిగించారు. చౌహాన్‌ను మేలో అరెస్టు చేశారు.

చేతులు కలిపిన కిమ్, పుతిన్.. కీలక ఒప్పందంపై సంతకాలు

- బాహ్య దేశం దూకుడు ప్రదర్శిస్తే ఉమ్మడిగా ఎదుర్కోవాలని నిర్ణయం
- దురాక్రమణ సమయాల్లో పరస్పర సహకారానికి అంగీకారం
- సమగ్ర వ్యూహాత్మక ఒప్పందం సంతకాలు చేసిన కిమ్, పుతిన్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19 : ఉత్తరకొరియా, రష్యా మధ్య వ్యూహాత్మక ఒప్పందం కుదిరింది. రక్షణ విషయంలో పరస్పర సహకారం అందించుకోవాలని అంగీకారం కుదుర్చుకున్నాయి. ఈ మేరకు ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒప్పందంపై బుధవారం సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగమైన పరస్పర రక్షణ నిబంధన కింద ఏదైనా ఒక బాహ్య దేశం తమ పట్ల దూకుడుగా వ్యవహరిస్తే తిప్పికొట్టేందుకు పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవాలని ఇరు దేశాధినేతలు నిర్ణయించారు. ఈ మేరకు ఇరు దేశాల మధ్య డీల్ కుదిరిందని రష్యా వార్తా సంస్థ టీఏఎస్-ఎస్ పేర్కొంది. దురాక్రమణ సమయాల్లో పరస్పర సహకారం అందించుకోవాలని అధినేతలు నిర్ణయించారని తెలిపింది. ఈ మేరకు ఒప్పందంపై బుధవారం సంతకాలు చేశారని వివరించింది. కాగా ఉత్తరకొరియా రాజధాని ప్యాంగ్‌యాంగ్‌లో ఇరు దేశాల శిఖరాగ్ర సదస్సు కోసం రష్యా అధ్యక్షుడు పుతిన్ హాజరయ్యారు. ఆర్థిక, సైనిక సహకార పరిధిని మరింత పెంచుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. అమెరికాకు వ్యతిరేకంగా ఫ్రంట్‌ను ఏర్పాటు చేయాలని కూడా ఇరుదేశాలు నిర్ణయించాయి. ఈ మేరకు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంపై ఇరు దేశాధినేతలు సంతకం చేశారు. కాగా ఉక్రెయిన్‌లో యుద్ధం చేస్తున్న రష్యాకు ఆయుధాలు అవసరమనే వార్తల నేపథ్యంలో ఉత్తరకొరియాతో ఈ ఒప్పందం కుదరడం గమనార్హం.

అమెజాన్‌లో ఆర్డర్ పెట్టగా పార్శిల్ వచ్చింది

ఓపెన్ చేస్తే దిమ్మతిరిగే షాక్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19 : ఆన్‌లైన్‌లో వస్తువులు ఆర్డర్ పెడుతున్నారా? అ?యితే జాగ్రత్త అండోయ్. కస్టమర్స్‌కు.. ఇంటివద్దకే సేవల్ని అందించడంలో పేరుగాంచిన ఈ సంస్థలు ఈ మధ్య ట్రెండ్ మార్చినట్లు కనిపిస్తుంది. ఇప్పటివరకు.. ఫోన్లు, గాడ్జెట్లకు బదులు సబ్బుబిళ్లలు, ఇటుకలు పంపిన దాఖలాలు చూశాం. కానీ ఇప్పుడు బతికున్న పాముని డెలివరీ చేయడం చర్చనీయాంశమైంది. బెంగళూరులోని సర్జాపూర్‌కు చెందిన భార్యభర్తలు ఐటీ జాబ్స్ చేస్తున్నారు.

ఖాళీగా ఉన్నప్పుడు ఇంట్లో టైమ్ పాస్ కోసం వీడియోగేమ్ ఆడుకునే ఎక్స్‌బాక్స్‌ను అమెజాన్ కంపెనీ యాప్‌లో ఆర్డర్ చేశారు. చెప్పిన టైంకే పార్శిల్ వచ్చింది. ప్రొడక్ట్ ఎలా ఉందా అని చూసేందుకు ఆత్రంగా.. పార్శిల్ ఓపెన్ చేసేందుకు యత్నించి.. బిత్తరపోయారు. వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ పార్శిల్‌లో నుంచి ఓ పాము బుసలు కొడుతూ బయటకు వచ్చింది. అదృష్టవశాత్తూ ప్యాకేజింగ్ టేప్‌కు అంటుకపోవడంతో.. ఆ పాముకు పూర్తిగా బయటకు రాకపోవడంతో.. ప్రమాదం తప్పింది. తమకు ఎదురైన చేదు అనుభవాన్ని ఆ దంపతులు వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ వీడియో ప్రజంట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ సమస్యను అమెజాన్‌కు విన్నవించగా.. కంపెనీ ప్రతినిధులు తమను 2 గంటల పాటు హోల్డ్‌లో ఉంచారని దంపతులు వాపోయారు. ఆ తర్వాతే రెస్పాండ్ అయినట్లు చెప్పారు. కస్టమర్ వీడియోపై స్పందిస్తూ అమెజాన్ ఇండియా కంపెనీ స్పందిస్తూ ట్వీట్ చేసింది. అమెజాన్ ఆర్డర్‌తో మీకు అసౌకర్యం కలిగినందుకు క్షమించాలని కోరింది. దీనిపై త్వరలోనే పూర్తి స్థాయి వివరణ ఇస్తామని తెలిపింది. వారు చెల్లించిన మొత్తాన్ని కూడా వారికి రిటన్ చేసింది. ఆ సాఫ్ట్‌వేర్ జంట తమ ఆర్డర్‌లో వచ్చిన పామును సురక్షితమైన ప్రాంతంలో విడిచిపెట్టారు. ఇప్పటివరకు ఆన్‌లైన్ ఆర్డర్ పెట్టినవారికి రకరకాల వింత అనుభవాలు ఎదురైన ఘటనలు ఉన్నాయ్. కానీ పాము రావడం మాత్రం నిజంగా షాకింగ్ అనుభవం.

వామ్మో.. ఇది గుర్రం కాదు.. కుక్క..! గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుంది..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19 : ప్రపంచంలోనే అత్యంత పొడవైన కుక్కను చూశారా? కాకపోతే సోషల్ మీడియా ద్వారా వచ్చిన ఈ వీడియోను చూడండి. ఈ కుక్క పేరు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో కూడా నమోదైంది. ఈ కుక్క ఎత్తు 3 అడుగుల 5.18 అంగుళాలు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన కుక్క ఇదే అని తెలిసింది. డాగ్‌లవర్స్ ఈ కుక్క ప్రత్యేకత తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ కుక్క ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన కుక్కగా అధికారికంగా రికార్డు సృష్టించింది. జ్యూస్ పేరు గల ఈ డాగ్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైంది. జ్యూస్ గ్రేట్ డేన్ జాతికి చెందిన కుక్క. కుక్కల ఈ జాతి దాని భారీ పరిమాణానికి ప్రసిద్ధి చెందింది. బ్రిటనీ డేవిస్ చిన్నప్పటి నుండి గ్రేట్ డేన్‌ను పెంచాలని కలలు కనేదట. ఆమె సోదరుడు తనకు జ్యూస్‌ను బహుమతిగా ఇవ్వడంతో అతని కల నెరవేరింది. బ్రిటనీ, ఆమె కుటుంబం టెక్సాస్‌లో నివసిస్తున్నారు. అలాంటి కుక్కను దత్తత తీసుకోవాలంటే ఆర్థికంగా కూడా సన్నద్ధం కావాల్సిందేనని బ్రిటనీ చెబుతోంది. ఎందుకంటే ఈ జాతికి చెందిన కుక్కల ఆహారం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జ్యూస్ వీడియోను కూడా షేర్ చేసింది. ఈ వీడియోలో జ్యూస్ దూకడం చూస్తే షాక్ అవుతారు.. ఇది నిజంగా చాలా పెద్దది. చాలా పొడవుగా ఉంది. జ్యూస్‌ను పెంచుతున్న బ్రిటనీ, జ్యూస్ ఇతర కుక్కల కంటే చాలా భిన్నంగా ఉంటాడని, అయితే అది అందరితో కలిసే జీవిస్తుందని చెప్పింది.

మోదీ చేతి వేలిని పట్టుకుని

పరిశీలించిన నితీశ్ కుమార్.. వీడియో వైరల్

ఇయ్యాల్టి న్యూస్, బీహార్ , జూన్ 19 : బీహార్ సీఎం నితీశ్ కుమార్ తనదైన చేష్టలతో మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రధాని మోదీ చేతి వేలిని ఆయన పట్టుకున్నారు. మోదీ చూపుడు వేలిపై చెరగని ఓటు సిరాను తనిఖీ చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజ్‌గిర్‌లోని నలంద యూనివర్శిటీలో కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ప్రధాని మోదీ, బీహార్ సీఎం నితీశ్ కుమార్, ఇతర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, నలంద యూనివర్సిటీ ఛాన్సలర్ అరవింద్ పనగారియా సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంతలో సీఎం నితీశ్ కుమార్ ఉన్నట్టుండి ప్రధాని మోదీ చేతిని తన చేతుల్లోకి తీసుకున్నారు. మోదీ చూపుడు వేలిపై చెరగని ఓటు సిరాను పరిశీలించారు. ఓటు వేసినప్పటి సిరా మార్క్‌గా మోదీ తెలిపారు. అయితే ఊహించని ఈ సంఘటన పట్ల ప్రధాని మోదీతోపాటు ఆయన వెనుక కూర్చొన్న భద్రతా సిబ్బంది షాక్ అయ్యారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

విజయ్ దేవరకొండ సినిమాలో నటించాలని అనుకుంటున్నారా..? ఈ ఛాన్స్ మీకోసమే..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: దిల్ రాజు నిర్మాణంలో విజయ్ దేవరకొండ ఇటీవల ఫ్యామిలీ స్టార్ మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చి మెప్పించాడు. మళ్ళీ దిల్ రాజు నిర్మాణంలో ఓ సినిమాలో నటిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో 59వ సినిమాగా ఈ మూవీ రూపుదిద్దుకుంటోంది. రాజావారు రాణిగారు సినిమా దర్శకుడు రవి కిరణ్ కోలా దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. రూరల్ యాక్షన్ డ్రామా కథతో ఈ సినిమా ఉండనుంది.

ఇక ఈ సినిమాలో నటించాలని మీకు ఉందా..? అయితే.. ఇదే సరైన అవకాశం. మీకు యాక్టింగ్ వస్తే చాలు.. తెలుగు వస్తే సంతోషం.. గోదావరి యాసొత్తే ఇంకాపేవోడే లేదు అంటూ చిత్రబృందం నటీనటులను అన్వేషిస్తున్నట్లు ఓ ప్రకటనను విడుదల చేసింది. వెంటనే మీ ప్రొఫైల్స్‌ను svc59casting@gmail.com% మెయిల్ చేయొచ్చునని లేదంటే సూచించిన నంబర్‌కి వాట్సాప్ కూడా చేయొచ్చునని తెలిపింది. ఇంకెందుకు ఆలస్యం మీలో యాక్టింగ్ టాలెంట్ ఉంటే వెంటనే మీ ప్రొఫైల్‌ను పంపించండి.

చూసి మురవాలే



శ్రీజ మాజీ భర్త శిరీష్ భరద్వాజ్ మృతి!

అనారోగ్యంతో

కన్నుమూసిన శిరీష్ భరద్వాజ్
చిరంజీవి రెండో కుమార్తె శ్రీజతో శిరీష్‌కు 2007లో ప్రేమ వివాహం
ఆ తర్వాత కొన్నేళ్లకు విడిపోయిన జంట

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: మెగాస్టార్ చిరంజీవి రెండో కుమార్తె శ్రీజ మాజీ భర్త శిరీష్ భరద్వాజ్ అనారోగ్యంతో మృతిచెందారు. గత కొంత కాలంగా ఆయన ఊపితిత్తుల వ్యాధితో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం క్షీణించడంతో బుధవారం ఉదయం చనిపోయినట్లు సమాచారం. శిరీష్ మృతి గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, చిరంజీవి రెండో కుమార్తె శ్రీజను శిరీష్ భరద్వాజ్ 2007లో ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత కొన్నేళ్లకు వీరిద్దరూ విడిపోయారు. ఈ జంటకు ఓ పాప ఉంది. ఆ తర్వాత శిరీష్ రెండో పెళ్లి కూడా చేసుకున్నారు. ఇక శిరీష్‌తో విడిపోయిన అనంతరం హీరో కల్యాణ్ దేవ్‌ను శ్రీజ రెండో వివాహం చేసుకుంది. ఈ జంటకు కూడా ఓ పాప ఉంది. ప్రస్తుతం శ్రీజ తన ఇద్దరు కూతుళ్లతో కలిసి చిరంజీవి ఇంట్లోనే ఉంటోంది.

పింక్ సూట్ లో... పొట్టి నూడుల్స్ బ్యూటిఫుల్ లుక్ ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: 'ఓరి దేవుడా' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమైన మిథిలా ఈ మూవీలో పొట్టి నూడుల్స్ గా క్యూట్ గా నటించి అందం, అభినయంతో కట్టిపడేసింది

బ్లాక్ స్ట్రాప్ లెస్ డ్రెస్సులో ...అదరగొట్టిన అవనీత్ కౌర్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: హిందీ సినిమా, టెలివిజన్ రంగంలో రాణిస్తున్న యువ తార అవనీత్ కౌర్. డ్యాన్స్ ఇండియా డ్యాన్స్, ఝలక్ దిక్లాజా లాంటి షోలో ఆకట్టుకొన్నారు.ప్రస్తుతం లవ్ ఇన్ వియత్నాం అనే చిత్రంలో నటిస్తున్నది. ఈ సినిమాను 2024 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రకటించారు. ఈ చిత్రంలో శంతను మహేశ్వరితో కలిసి నటిస్తున్నది.తాజా ఫోటోషూట్‌లో అవనీత్ కౌర్ ఇలా శృంగారాన్ని ప్రదర్శిస్తూ కుర్రకారుకు పిచ్చెక్కించింది.

తృప్తి దిమ్రి వైరల్ బికినీ ఫోటోలు... మరీ ఇంద బోల్డ్ గానా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: 'యానిమల్'తో సౌత్ స్టేట్స్ లో కూడా నార్త్ ఇండియన్ నటి తృప్తి దిమ్రి ఫేమస్ అయ్యింది. ఇప్పుడు ఆవిడ ఇటలీలో వుంది. బీచ్ లో బికినీలో సందడి చేస్తోంది. ఆ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

చావు బతుకుల్లో వీరాభిమాని..

పిల్లలకు మహేష్ సినిమా పేర్లు..
పిల్లల్ని దత్తత తీసుకున్న మహేష్ బాబు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాల్లో మాత్రమే కాదు రియల్ లైఫ్ లో కూడా హీరోనే. తన మహేష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలని నిర్వహిస్తూ ఉంటారు. ఇక ఇప్పటికే 1000కి మందికి పైగా చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్లు ఉచితంగా చేయించి ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచాడు మహేష్. తన అభిమానులు కూడా ఎవరైనా కష్టాల్లో ఉన్నారంటే మహేష్ అండగా నిలుస్తాడు.తాజాగా మహేష్ బాబు తన వీరాభిమానికి పెద్ద సహాయం చేసాడు. మోపిదేవి పెదప్రోలులో కాకర్లమూడి రాజేష్ అనే వ్యక్తి కృష్ణకు, మహేష్ బాబుకి వీరాభిమాని. అతనికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. రాజేష్ కి మహేష్ బాబు అంటే ఎంత పిచ్చి అంటే తన ముగ్గురు కొడుకులకు కూడా మహేష్ బాబు సినిమాల పేర్లు పెట్టాడు. తన కొడుకులు పుట్టినప్పుడు మహేష్ బాబు రిలీజయిన సినిమాలు ఏవి ఉంటే వాటి పేర్లు పెట్టాడు. రాజేష్ మొదటి కొడుకు పేరు అర్జున్, రెండో కొడుకు పేరు అతిధి, మూడో కొడుకు పేరు ఆగడు అని పెట్టడం గమనార్హం.అయితే మహేష్ వీరాభిమాని రాజేష్ ప్రస్తుతం కిడ్నీ ఫెయిల్ అయి చావు బతుకుల మధ్య ఉన్నాడు. పేద కుటుంబం కావడంతో పిల్లలు చదువు మానేసి పనులు చేయాల్సిన స్థితి ఏర్పడింది. పెద్ద కొడుకు చెప్పుల షాప్ లో పని చేస్తున్నాడు. అయితే ఈ విషయం ఆ పిల్లలు చదివే స్కూల్ ప్రిన్సిపాల్ కి తెలియడంతో మహేష్ అభిమానులకు ఈ విషయాన్ని తెలియచేసారు. ఈ విషయం మహేష్ బాబు వద్దకు చేరడంతో మహేష్ బాబు ఫౌండేషన్ టీమ్ పెదప్రోలుకు వచ్చి రాజేష్ పిల్లలు అతిధి, ఆగడులను మోపిదేవిలోని ఓ స్కూల్ లో జాయిన్ చేయించి డబ్బులు కట్టారు. ప్రతి సంవత్సరం మహేష్ నుంచే డబ్బులు వస్తాయని, వాళ్ళని చదివిస్తామని చెప్పినట్టు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు.దీంతో మహేష్ చేసిన ఈ మంచి పని బయటకు రావడంతో మరోసారి అభిమానులతో పాటు నెటిజన్లు మహేష్ మంచితనాన్ని అభినందిస్తున్నారు.

బ్లాక్ అండ్ వైట్ ఫోటోలతో ... విష్ణుప్రియ హాట్ ఫోజులు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: తెలుగు యాంకర్ విష్ణుప్రియ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్?స్టాగ్రామ్?లో షేర్ చేసింది. బ్లాక్ అండ్ వైట్ లుక్లో ఫోటోలకు హాట్ ఫోజులిచ్చింది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838